# గిలిగింతలు పెట్టే కథ

వాణిశ్రీ

## మంచుతెరలు

పడమర కొండల్లో మాయమయ్యాడు సూర్యుడు. ఆకాశంలో రంగు రంగుల మబ్బులు మెరిసిపోతూ వింత ఆకారాలు సంతరించుకుంటున్నాయి.

"ఏయ్! ఆ కొండపైన మబ్బు చూడవే. నల్లగా అచ్చం నందీశ్వరుళ్ళా లేదూ?" అన్నది భూదేవి.

"ఔనే! నంది మబ్బు" అటువైపు దృష్టిసారిస్తూ అన్నది వసంత.

"కొంపదీసి రంకెలేస్తుందేమో?" గలగలా నవ్వింది భూదేవి.

"రంకెలెయ్యడమేందే?"

"మబ్బు రంకెలెయ్యడమంటే, వాన కురిపిస్తుందేమోననే పిచ్చిమొఖమా!"

"అబ్బో! భలే మాటలు నేర్చావే! ఐతే తొందరగా పద, నంది మబ్బు రంకెలెయ్యకముందే.."

"ఇంతదూరం వచ్చి ఈత కొట్టకుండానా!" అంటూ కృష్ణలోకి దిగింది భూదేవి.

"అబ్బ! నీతో ఇదే చావే. మామిడికాయలు కోసుకొద్దాం అని బయల్దేరావు. ఇప్పుడు కృష్ణలో ఈత కొట్టాలంటున్నావు. ముందే చెప్తే బట్టలు తెచ్చుకునేదాన్ని కదా!" అన్నది వసంత.


"ఎందుకే! ఇంటికెళ్ళేలోపే ఆరిపోతయ్! దిగుముందు" అని వసంత చెయ్యి పట్టుకుని లాగింది.

వసంత నీళ్ళలో ముందుకు పడి వుక్కిరిబిక్కిరైంది. ఇద్దరూ జలకన్యల్లా నదిలో ఈతకొట్టడం మొదలుపెట్టారు.

ఆకాశంలో రంగులన్నీ నదిలోకి జారి రత్నాలు, వజ్రాల్లా తళ తళ మెరిపిస్తున్నాయి నీటిలోని అలలను. గాలికి అలలు ఒడ్డుకు కొట్టుకొచ్చి ముందుకెళ్ళలేక వెనక్కి మళ్ళుతున్నాయి.

కాసేపటికి ఆకాశంలో రంగులు మాయమైపోయి నలుపెక్కుతోంది. చీకటి కమ్ముకొస్తుందని గ్రహించి ఇద్దరూ నదిలోనుంచి బైటకు వచ్చారు.

భూదేవి కట్టుకున్న ఆకుపచ్చ చుడీదార్ నీళ్ళల్లో తడిసి ఆమె వంటికి అతుక్కుపోయి, శిల్పి చెక్కిన శిల్పంలా కనిపిస్తోంది. ఆమె తలపైనుంచి రాలిపడుతున్న నీటి చుక్కలు ముత్యాల్లా మెరుస్తున్నాయి. ఇరవై ఏళ్ళు నిండిన ఆమె శరీరం పుష్టిగా బలంగా కనిపిస్తుంది. తడిసిన దుస్తుల్లో ఆమె వంపుసొంపులన్నీ కనువిందు చేస్తున్నాయి.



"గుళ్ళో నాట్యం చేస్తున్న బొమ్మలా భలే వున్నావే. ఇప్పుడు గనక గోపీ చూస్తేనా దంగైపోతాడు" అని నవ్వింది వసంత.

"నువ్వు మాత్రం తక్కువ తిన్నావా? తడిసిన చీరలో శ్రీదేవిలా వున్నావు. ఆ గోపీని నువ్వే చేసుకోరాదూ! వరసైనవాడే కదా!" అన్నది భూదేవి.

"వరసైనవాడైతే ఏం లాభం? గోపీ నీమీద మోజు పడుతున్నాడుగా! నిన్ను చేసుకుంటానని వెంటపడుతున్నాడుగా! ఎప్పటికైనా నువ్వే వాడితో పీటల మీద కూర్చునేది"

"అంత గ్యారంటీనా!"

"అదేం?"

"నాకు గోపీ మీద అనుమానం వుంది"

"అనుమానమా?" ఆశ్చర్యంతో ప్రశ్నించింది వసంత.

తలవూపింది భూదేవి.

"ఏంటే నీ అనుమానం?"

"తర్వాత చెప్తాలే"

"అంటే గోపీని పెళ్ళి చేసుకోవా?"

"ఇప్పుడే ఏం చెప్పనూ? నా అనుమానం తీర్చుకున్నాకే" అని నవ్వింది భూదేవి.

ఇద్దరూ వూరివైపు నడక సాగించారు. చీకటి పడేలోపు ఇంటికి చేరాలని నడక వేగం పెంచారు. భూదేవి తన చేతిలోని మామిడికాయల బుట్ట, అటూ ఇటూ మారుస్తోంది.

వెనుకవైపు నుంచి మువ్వల చప్పుడు వినిపించింది. ఎవరిదో ఎడ్లబండి వస్తోంది.

బండి వాళ్ళ పక్కన ఆగింది.

"ఈతకొట్టొస్తున్నారా?" బండి తొట్లో కూర్చున్న గోపీ అడిగాడు.

"కాదు. చేపలు పట్టొస్తున్నాం" అన్నది భూదేవి.

"నాతో చెప్తే తోడొచ్చేవాడినేగా?" అన్నాడు గోపీ నవ్వు ఆపుకుంటూ.

"కాకితో కబురు చేశాం. అందలేదా?" అన్నది భూదేవి వెటకారంగా.

"హంసని రాయబారం పంపిస్తావనుకున్నాలేగాని బండెక్కండి" అని లేచి నిల్చుని చెయ్యి ముందుకు చాచాడు.

వసంత గోపీ చెయ్యి అందుకుని బండెక్కింది. భూదేవి కోసం చెయ్యి అందించాడు.

"నేనెక్కగలన్లే..." అంటూ బండి చక్రం మీద కాలు పెట్టి పైకి ఎక్కి కూర్చుంది భూదేవి.

"అబ్బో! ముట్టుకుంటే మాసిపోతావా?" అని ఎత్తిపొడిచాడు గోపీ.

"కాదులే. నీ నల్లరంగు నాకంటుకుంటుందని భయం" అన్నది భూదేవి.

"అబ్బో ఎర్రతేలు భలే కుడతందే?" అని పరిహాసం చేశాడు.

"మా బావది గేరెంటీ కలర్. ఎప్పటికీ పోదు. ఎవరికీ అంటదు" అన్నది వసంత.

"నోర్మూయ్యహే..!" అంటూ బండి ముందుకు నడిపాడు.

గోపీ భూదేవిని పెళ్ళి చేసుకోవడానికి సుముఖంగా వున్నాడు. ముందు ఆమె ఒప్పుకున్న తర్వాతే, వాళ్ళింట్లో వాళ్ళని కదుపుదామని అతని వుద్దేశ్యం. కాని భూదేవి పచ్చజెండా వూపడం లేదు. కారణం ఏమిటో వసంత చెప్పాక తెలిసింది.

"బావా! భూదేవికి నీ మీద అనుమానం"

వసంత చెప్పింది విని బిత్తరపోయాడు గోపీ.

"ఏంటే! నామీద అనుమానమా?" అయోమయంగా చూస్తూ అడిగాడు గోపీ.

వసంత తల వూపింది.

"నీకెట్లా తెలుసు? తను చెప్పిందా?"



## లక్కీ సింధు

కేరళ కుట్టి సింధుమీనన్‌కి తెలుగులో 'చందమామ' సినిమా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇప్పుడు తమిళనాట కూడా తనదైన ఫేమ్‌ని తీసుకొచ్చే చాన్స్ సింధుని వెతుక్కుంటూ వచ్చింది. ప్రముఖ దర్శకుడు శంకర్ నిర్మాతగా కూడా కొన్ని సినిమాలు తీసాడు. అలాగే తాజాగా 'ఈరం' అనే ఓ సినిమా తీస్తూ అందులో హీరోయిన్‌గా సింధుని ఎన్నుకున్నాడు. అంతే సింధు ఆనందానికి అవధుల్లేవిప్పుడు. ఈ సినిమా ఆమె కెరీర్‌కి మంచి బ్రేక్ ఇస్తుందని అంచనా.

"ఔను అదే అన్నది. లేకపోతే నేనెందుకు చెప్తాను. అదేందో తేల్చుకో" అన్నది వసంత.

"తేల్చుకుంటా!" అని పళ్ళు కొరుక్కున్నాడు గోపీ.

అప్పట్నుంచి భూదేవి ఒంటరిగా ఎప్పుడు దొరుకుతుందా? దాని అనుమానం ఏంటో తేల్చుకోవాలని ఎదురు చూడసాగాడు గోపీ.

ఆ రోజు రానే వచ్చింది.

పశువుల ఎరువు ట్రాక్టర్‌లో పొలానికి తోలుతున్నాడు గోపీ.

సాయంకాలం తిరిగి వస్తూండగా అకస్మాత్తుగా గాలి దుమారం లేచింది. ఆకాశంలో నల్లటి మబ్బులు కమ్ముకొచ్చి వర్షం మొదలైంది. తొందరగా ఇంటికి చేరాలని ట్రాక్టర్ స్పీడ్ పెంచాడు.

దారిలో భూదేవి వాళ్ళ తోట. మామిడి చెట్లతో పాటు బోరుబావి నీళ్ళతో కూరగాయలు పండిస్తున్నారు. వర్షంలో తడిసిన భూదేవి పరిగెత్తుతూ కనిపించింది. తోట మధ్యలో వున్న పూరి పాకలోకి వెళ్ళడం చూశాడు గోపి. ట్రాక్టరు గేటు ముందు ఆపి, పరిగెత్తుకెళ్ళాడు పాకలోకి.

భూదేవి తడిసిన జుట్టు టవల్‌తో తుడుచుకుంటోంది. మెరూన్ కలర్ చుడీదార్ తడిసి శరీరానికి అతుక్కుపోయింది. పాకలోకి వచ్చిన గోపీ కళ్ళు పెద్దవి చేసుకుని ఆమె వంపుసొంపులు తదేకంగా చూస్తున్నాడు.

"నువ్వా?" అన్నది భూదేవి, గోపీని చూస్తూనే.

"నేనే. చేనికి ఎరువు తోల్తన్నా. వాన పెద్దదైంది. తల తడుసుద్దని ఇటొచ్చా!" అన్నాడు.

"వళ్ళంతా తడిసిందిగా! తల తడిస్తే ఏం?" అన్నది భూదేవి.

"తల తడిస్తే నాకు పడిశం పట్టుద్ది" అన్నాడు.

"ఓహో..ఆ జబ్బుందా నీకు!" వెటకారంగా అని నవ్వింది భూదేవి.

"పడిశం పట్టడం జబ్బా! నీకు తెలివెక్కువైంది" అన్నాడు గోపి.

"జబ్బేమరి. లేకపోతే ఎవరికీ పట్టని పడిశం నీకెందుకు పడుతుంది"

గోపీ ఏమీ మాట్లాడకుండా చొరవగా వెళ్ళి అక్కడ వాల్చి వున్న నులకమంచం మీద కూర్చున్నాడు.

వర్షం పెద్దదైంది. అక్కడక్కడా నీళ్ళు కారసాగాయి. గోపీ మంచం ఎత్తి ఒక పక్కగా వేసి కూర్చున్నాడు. భూదేవి వాకిలి దగ్గర నిలబడి జుట్టు ఆరబెట్టుకుంటోంది. క్రమంగా వెలుతురు తగ్గిపోసాగింది.

"వాన తగ్గేట్లు లేదే.." అన్నాడు గోపీ.

"ఔను. చీకటి పడ్డాక వచ్చిన వాన, చీకటి పడ్డాక ఇంటికొచ్చిన చుట్టం పోవంటారు" అని నవ్వింది భూదేవి.

"ఐతే ఇప్పుడప్పుడే వాన తగ్గదంటావ్?"

"ఔను అట్లాగే వుంది"

"ఎంతసేపు జుట్టు ఆరబెట్టుకుంటావు? ఈ చలిగాలికి ఎక్కదారుద్ది. వచ్చి కూర్చో" అని ఆమె చెయ్యి పట్టుకుని లాగాడు.

"ఏంటీ మోటు సరసం" అంటూ అతని పక్కనే కూలబడింది.

మంచం కిర్రుమన్నది.

"నువ్వు కూర్చోగానే కిర్రుమన్నది. మంచం విరుగుద్దేమో?" ఎగతాళిగా అన్నాడు గోపీ.

"మంచం విరగ్గొట్టడం నావల్లనేమౌతుంది. ఐతే నీ వల్లనే అవ్వాలి" అంటూ ఓరగా చూసింది భూదేవి.

"నేను మంచాలు విరగ్గొట్టేవాడిలా కనిపిస్తు

న్నానా? ఏంటో నీకు నామీద ఏదో అనుమానం వుందంట?" అని నిలదీశాడు గోపీ.

"ఎవరు చెప్పారు నీకు?"

"ఎవరైతే ఏంలే! చెప్పు. నా మీద అనుమానం ఏమిటి? నన్నెప్పుడన్నా దొమ్మరోళ్ళ గుడిసెల దగ్గర చూశావా? ఈలేస్తూ రికార్డ్ డ్యాన్సులు చూశానా?" చిరుకోపం ప్రదర్శించాడు.

వసంత అతనికి చెప్పి వుంటుందని గ్రహించి నవ్వింది భూదేవి.

"నవ్వుతావేం?" అంటూ ఆమె బుగ్గ గిల్లాడు.

"ఏయ్! ఏంటది? గోళ్ళు గుచ్చుకుంటాయ్!" అంటూ అతని చేతిని విసిరికొట్టింది.

"గుచ్చుకుంటే?"

"ఛీ..నా మొఖం చూసినోళ్ళకి అనుమానం రాదూ?"

"ఇంతకీ నీ అనుమానం ఏంటో చెప్పరాదూ?"

"నీ మీద నాకేం అనుమానం? నువ్వేం నా మొగుడివా?"

"మొగుడు కావాలనుకుంటున్నవాడినేగా?"

"అబ్బ ఆశ?"

ఆమె నడుం చుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కున్నాడు.

"ఏయ్! ఏంటిది? వదులు" అంటూ అతన్ని దూరంగా నెట్టింది.

భూదేవి తడిసిన జుట్టునుంచి వస్తున్న వింత పరిమళం, ఆమె దేహం వెలువరిస్తున్న యవ్వనపు సుగంధం, ఆమె ఉశ్వాస నిశ్వాసాల వేడి గాలి అతనికి పరవశం కలిగిస్తున్నాయి. మనసు అదుపు తప్పుతోంది. ఫెళఫెళమని భయంకరమైన శబ్దం చేస్తూ పిగుడు పడింది. కళ్ళు మూసుకుని భూదేవి "అమ్మో" అంటూ అతన్ని కౌగలించుకుంది.


"ఎక్కడో పిడుగు పడింది" అన్నాడు గోపీ, ఆమెను బిగి కౌగిలిలో బంధించి.

భూదేవి తల వూపింది.

"భయపడ్డావా?" అంటూ ఆమె వీపు నిమిరాడు.

ఆమెకు పరవశం కలిగి హత్తుకుంది గాఢంగా. ఇద్దరి శరీరాల్లో విద్యుత్ ప్రసరిస్తోంది. దేహాలు తేలికై గాలిలో తేలిపోతున్నట్లు, మాటల్లో వివరించడానికి వీల్లేని అనుభూతి కలుగుతోంది. శరీరాలు వేడెక్కి ఆవిర్లు చిమ్ముతున్నాయి.

అతని చేతులు కదిలాయి. ఆమె చుడీదార్‌ని వంటిమీద నుంచి తప్పించడానికి ప్రయత్నిస్తుంటే, భూదేవి అతన్ని నెట్టేసి "ఏయ్.. ఏంటిది?" అన్నది చిరుకోపంతో.




"ఏవుందీ! నీకేదో అనుమానం వుందన్నావుగా! అది తీరుద్దామని!" అన్నాడు కొంటెగా నవ్వుతూ.

"నాకేం లేదు!" అన్నది.

"మరి పెళ్ళికి ఎందుకు ఒప్పుకోవడం లేదు?" అడిగాడు.

"మా నాన్న పోయాక పరిస్థితి ఏం బాగా లేదు. ఊర్నిండా అప్పులు. మా అన్న చాలా బాధల్లో వున్నాడు. ఇప్పుడు నా పెళ్ళేం చేస్తాడు?" విచారంగా అన్నది భూదేవి.



"డబ్బు సంగతి నేను చూసుకుంటాగా? నీ గొడవ అది కాదులే. నాగరత్నం పెళ్ళయిన ఏడాది లోపే విడాకులు తీసుకుని పోవడం వూళ్ళో అందరికీ అనుమానం కలిగించిందిలే. గిట్టనివాళ్ళు నేను మగాణ్ని కాదని పుకార్లు లేవదీశారు. నీ అనుమానం అదేగా!" అన్నాడు.

భూదేవి మాట్లాడలేదు. బైట విస్ఫోటనం జరిగినట్లు మెరుపులు మెరుస్తున్నాయి. గుండెలు ఝల్లుమనేలా ఆకాశంలో మబ్బులు వురుముతున్నాయి. మళ్ళీ పిడుగు ఫెళ ఫెళార్భాటం చేసింది.

గోపీ భూదేవి చెయ్యి పట్టిలాగి కౌగిలిలో బంధించాడు. పెదవుల మీద గాఢంగా చుంబించాడు. ఆమె తియ్యటి బాధతో మూలుగుతూ అతన్ని అల్లుకుంది.

"ఇదే ఛాన్స్. నీ అనుమానం తీర్చుకో" అన్నాడు ఆమె చెవిలో గుసగుసలాడుతూ.

"నాకే అనుమానం లేదు" అంటూ అతన్నుంచి వదిలించుకుని దూరంగా జరిగింది.

"నాగరత్నంకి నాతో పెళ్ళి ఇష్టం లేదు. పల్లెటూళ్ళో వుండడం దానికి నచ్చలేదు. గుంటూరు వెళ్ళిపోదాం, వేరే కాపురం పెడదాం అని సతాయించింది. నేను ఒప్పుకోలేదు. అందుకే అది కాపురం చెడగొట్టుకుని పోయింది" చెప్పాడు గోపీ.

భూదేవి మనసులోని సందేహాలన్నీ ఎండ తగిలిన మంచుతెరల్లా తొలగిపోయాయి.

"మీ అన్నయ్యను మా నాన్న దగ్గరికి పంపు. అంతా నేను చూసుకుంటాను. ఏం?" అన్నాడు గోపీ.

భూదేవి ఆనందంగా తల వూపింది. ☆

## పబ్లిసిటీ కోసం?

ఇటీవల జాతీయ స్థాయిలో అవార్డు గెల్చుకున్న దగ్గర్నుంచీ ఏదో రకంగా వార్తల్లో వుంటూనే వుంది ప్రియమణి. పైగా ఈమధ్య హాట్ హాట్ పోజులతో తరచూ దర్శనమిస్తూ జనాల్ని విపరీతంగా ఆకట్టుకుంటున్న ప్రియమణి-తాజాగా యువహీరో పృధ్వీరాజ్‌తో ప్రేమాయణం విషయమై వార్తల్లోకి వచ్చింది. వీళ్ళిద్దరూ కలిసి రెండు తమిళ సినిమాల్లో నటిస్తున్నారు. బానే వుంది కానీ, తరుచూ ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని నలుగురి దృష్టిలోకి వస్తున్నారని చెన్నయ్ సినీవర్గాలు గుసగుసలాడుకుంటున్నారు. ఇది నిజమైన ఎఫైరేనా లేక పబ్లిసిటీ కోసం చేస్తున్న ఎ-ఫైరా? అనేది కాలమే చెబుతుంది.